# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 138 ప్రకాశం, మంగళవారం 17- 02 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## శ్రీ కాళహస్తి బ్రహ్మోత్సవాలలో ప్రతిభ చూపిన విఘ్నేశ్వర కూచిపూడి నాట్యం చిన్నారులు



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,ప్రతినిధి** కనిగిరి ఒంగోలు శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయశీ కూచిపూడి నాట్య గురువు కే లక్ష్మి శిక్షణలో చిన్నారులు మహాశివరాత్రి పర్వదినాన శ్రీకాళహస్తి దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యుత్తమమైన ప్రతిభచూపి ఆ పరమేశ్వరుని యొక్క ఆశీస్సులను పొందారు. యక్కల యామిని,. పి.. జోష్నా హిమగ్న ఖ్యాతి శ్రీశ్రీకాళహస్తి దేవాలయ ప్రాంగణంలో కళావేదికపై ఉత్తమమైన ప్రతిభ చూపి అందరి మన్ననలు పొందారు శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యం కనిగిరి,ఒంగోలు.7780698718 కూచిపూడి నేర్చుకోవాలి చిన్నారులు పై నెంబర్ ను సంప్రదించాలని కోరారు. శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాలు మాకు ఎంతటి గొప్ప అవకాశం రావడం చాలా అదృష్టం అని నాట్య గురువు కే లక్ష్మి అన్నారు .ఈ సందర్భంగా శ్రీ కాళహస్తి దేవాలయం పాలకమండలి వారికి వారు కృతజ్ఞతలను తెలిపారు. చిన్నప్పటి నుండి చిన్నారులకు కూచిపూడి పట్ల ఆసక్తి పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.

# బడ్జెట్ పై హర్షం ! ఇంటూరి నాగేశ్వరరావు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా, రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా ఉందని ఎమ్మెల్యే శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం ఆయన మాట్లాడుతూ.... ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్ ను రూపొందించిందని, ఒకవైపు ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూనే అభివృద్ధి, సంక్షేమ రంగాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ ను 3,32,205 కోట్లతో ప్రవేశపెట్టగా... ఈసారి అత్యధికంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు 13,569 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో 18,224 కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ కేటాయింపులే నిదర్శనమని అన్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని పాఠశాల విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ... 32,308 కోట్లు ప్రకటించడం గొప్ప విషయమని ప్రశంసించారు. మొత్తంగా సంక్షేమ పథకాలకు కేటాయింపులను 41,726 కోట్లనుంచి 53,190 కోట్లకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అలాగే బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమం కోసం ఈ ఏడాది బడ్జెట్లో దాదాపు 97 వేల కోట్లు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఆయన కృతజ్ఞతలను తెలిపారు. ప్రతి పేదవాడికి సొంతింటి కలను నిజం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని, గత ఏడాది బడ్జెట్లో 2 వేల కోట్లు కేటాయిస్తే... ఈసారి 6,357 కోట్లు ప్రకటించారని సంతోషం వ్యక్తం చేశారు. పేదలకు ఆరోగ్య భద్రత లో భాగంగా, వైద్య ఆరోగ్యశాఖలకు 38,700 కోట్లు ఇచ్చారని చెప్పారు. ప్రతి ఏడాదికి కొత్తమార్పు వచ్చేలా, అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి జరిగేలా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. విజన్ 2047 లక్ష్యంగా



తమ ప్రభుత్వం పనిచేస్తుందని, యువతకు ఉపాధినిచ్చే పెట్టుబడులను ఆకర్షిస్తూ బడ్జెట్ రూపొందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 12.3 శాతం వడ్డీతో ఎడాపెడా అప్పులు చేసి, ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేవలం 9 శాతం వడ్డీని చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ ఒకటిన్నర ఏడాదిలో వివిధ కేటగిరీల్లో దాదాపు 30 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయటం ఒక రికార్డు కాగా... కానిస్టేబుల్ నుంచి డిజిపి వరకు 20 లక్షల నుండి 45 లక్షల వరకు ఉచిత భీమా కవరేజ్ కల్పించే పర్సనల్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకాన్ని తీసుకురావడం గొప్ప విషయమని అన్నారు. ఇంత మంచి బడ్జెట్ ను ప్రవేశపెడితే వైసిపి నేతలు చౌకబారు విమర్శలను చేస్తున్నారని, అది వారికి కొత్తేమీ కాదన్నారు. ఏ ప్రభుత్వం తమకు మేలు చేస్తుందో అనే విషయాన్ని ప్రజలు నిరంతరం గమనిస్తూనే ఉన్నారని అన్నారు.

## ఈరోజు పొదిలి పట్టణ నూతన గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....** ఈరోజు పొదిలి పట్టణ నూతన ఎా.×. గా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ ,ని కలిసి బోకే ఇచ్చి అభినందనలు తెలుపుతూ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగుల సెక్షన్ 92 అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ముల్లా. మదర్ వలి.....


## శ్రీకాళహస్తి దేవాలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ కుసుమకుమారి ప్రోత్సాహంతో కూచిపూడి ప్రదర్శన




**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి** శ్రీకాళహస్తి దేవాలయ ప్రాంగణంలో మాకు కూచిపూడి నాట్య ప్రదర్శన కు అవకాశం ఇచ్చి ప్రోత్సహించిన శ్రీకాళహస్తి దేవాలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ కుసుమ కుమారికు కృతజ్ఞతలను తెలిపారు.శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యలయం. కూచిపూడి నాట్య గురువు కే లక్ష్మి .... మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మేము అడిగిన వెంటనే మాకు అవకాశం కల్పించి మా చిన్నారులు కళావేదికపై ప్రదర్శన చేసేందుకు ప్రోత్సహించిన కాళహస్య ట్రస్ట్ బోర్డు మెంబర్ కుసుమ కుమారి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని నాట్య గురువు కే లక్ష్మీ తెలిపారు.శిక్షణలో చిన్నారులు మహాశివరాత్రి పర్వదినాన శ్రీకాళహస్తి దేవాలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యుత్తమమైన ప్రతిభచూపి ఆ పరమేశ్వరుని యొక్క ఆశీస్సులను పొందారు. యక్కల యామిని... పి.. జోష్నా హిమగ్నఖ్యాతి శ్రీఈ అవకాశం మాకు కల్పించిన శ్రీ కాళహస్తి ట్రస్ట్ బోర్డు మెంబర్ శ కుసుమకుమారికు దేవాలయ సిబ్బందికి కృతజ్ఞతలను తెలియజేసుకున్నారు .కూచిపూడి నేర్చుకోవాలనుకునే చిన్నారులు 7780698718..ఒంగోలు.. నెంబర్ ను సంప్రదించాలని కోరారు.. మహాశివరాత్రి రోజు మాకు కలిగిన అవకాశం ఎంతో పుణ్యాన్ని ఇచ్చిందని అన్నారు.



## నేడు లేగ దూడల అందాల పోటీలు



**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి** రాష్ట్రీయ గోకుల్ మిషన్ వా,రి అదేశాల మేరకువలేటివారిపాలెం మండలం పశువైద్య అధికారి డాక్టర్ సుధాకర్ అధ్యక్షతన లేగాదూడల అందాల పోటీలు వలేటివారిపాలెం లోని చిన్నపాలెం దగ్గర నిర్వహిస్తున్నారని వలేటివారిపాలెం ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎంతటి చెన్నకేశవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశువుల యజమానులకు బహుమతులు అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, నాయకులు, పశువైద్యులు పశు పోషకులు, పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నిప్పు పెట్టేవారిపై చర్యలు తీసుకోండి



**క్రైం కౌంటర్ న్యూస్ :**పెనుకొండ, ఫిబ్రవరి 16 ఉమ్మడి జిల్లాల్లో జనవరి నుంచి మార్చి వరకు కొండగుట్టలకు నిప్పు పెట్టేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సాహితీగగన్మహల్ ట్రస్ట్ అధ్యక్షుడు ప్రత్ష?పరెడ్డి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌ను కోరారు. జిల్లాకేంద్రంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎ?సలో ఈమేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.జిల్లాల్లోని కొండగుట్టలకు జనవరి నెల నుంచి మార్చి నెలవరకు ఆకతాయిలు ఎండిన గడ్డికి నిప్పు పెడతారన్నారు. దీనివల్ల లక్షలాది చెట్లతోపాటు పందులు, చిరుతలు, జింకలు, ఎలుగుబంట్లతో పాటు అనేక రకాల జంతువులు, పక్షులు చనిపోతున్నాయన్నారు. ప్రస్తుతం అడవులు వృద్ధి చెందుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో కొండ గుట్టలకు నిప్పు పెడితే తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. వీటిని అరికట్టాలని కలెక్టర్‌ను కోరారు.

# జీవో-3కి ప్రత్యామ్నాయం తీసుకొస్తాం



**ఆదివాసీలకు శతశాతం రిజర్వేషన్ కల్పనకు కట్టుబడి ఉన్నాం**
**అరకు కాఫీ తరహాలో లంబసింగిలో కుంకుమపువ్వు సాగు**
**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**
**అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జులు, కలెక్టర్, ఎస్పీతో భేటీ**

క్రైం కౌంటర్ న్యూస్ : చింతపల్లి, ఫిబ్రవరి 16 ఆదివాసీలకు శతశాతం రిజర్వేషన్ కల్పించేందుకు జీవో నంబరు-3కి ప్రత్యామ్నాయం తీసుకొస్తామని, దీనికి ప్రభుత్వం కట్టుబడి వుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. సోమవారం అమరావతిలో అరకు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఇన్‌చార్జి మంత్రులు, పార్టీ ఇన్‌చార్జులు, జిల్లా కలెక్టర్, ఏస్పీలతో ఆయన సమావేశమయ్యారు. ఇన్‌చార్జులు, కలెక్టర్, ఎస్పీలతో నియోజకవర్గాలవారీగా అమలు జరుగుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై చర్చించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో పాడేరు నియోజకవర్గం ముందు వరుసలో ఉందని చంద్రబాబు అభినందించారు. జీవో నంబరు-3పై పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి ప్రస్తావించగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎన్నికల ముందు గిరిజనులకు జీవో నంబరు-3ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చామని, దీనిని కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఐదో షెడ్యూల్డ్‌లో ఆదివాసీలకు శతశాతం రిజర్వేషన్ కల్పించేందుకు తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలకు రూపకల్పన చేయాలని ముఖ్య కార్యదర్శిని ఆయన ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో రానున్న రోజుల్లో డోలీ మోతలు ఉండరాదని, ప్రతి గ్రామానికి కనెక్టివిటీ రహదారులు నిర్మించాలని కలెక్టర్లను సీఎం సూచించారు. గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో ఏఎన్ఎం, హెల్త్ వలంటీర్లను నియమిస్తున్నామన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అనువుగా ప్రతి మండలంలో బాలికలు, బాలురకు రెండు గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలను ఇంటర్మీడియట్ కళాశాలలుగా స్థాయి పెంచాలన్నారు. ఆదివాసీలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో పూర్తి స్థాయిలో సదుపాయాలు, మందులు, పరికరాలు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులకు వసతి గృహాలను నిర్మించాలన్నారు. మండలానికి ఒక మహాప్రస్థానం అంబులెన్సు ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లాలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ జిల్లా వ్యవసాయానికి అత్యంత అనుకూలమైన ప్రాంతమన్నారు. అరకు కాఫీ తరహాలో లంబసింగి కుంపుమపువ్వు సాగుకు ప్రసిద్ధిగా తీర్చిదిద్దాలన్నారు. గిరిజన రైతులు నాణ్యమైన కాఫీ ఉత్పత్తి చేసేందుకు చర్యలు ప్రారంభించాలని చెప్పారు. అరకు కాఫీ సాగును ప్రోత్సహించాలన్నారు. రైతులకు కాఫీ ద్వారా మంచి ఆదాయం రావాలన్నారు. లంబసింగిలో కుంకుమపువ్వు సాగు ప్రారంభించాలన్నారు. కుంకుమపవ్వు సాగు ద్వారా గిరిజన రైతుల ఆర్థిక ప్రగతిలో పెనుమార్పు వస్తుందన్నారు. ఈ సమావేశంలో మన్యం, ఏఎస్ఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రులు అచ్చెన్నాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి, అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి దొన్నుదొర, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష పాల్గొన్నారు.

# నులిపురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,జాతీయ నులిపురుగుల కార్యక్రమం పీ హెచ్ సి మండల స్థాయి సమీక్ష సమావేశము సోమవారం జరిగింది. మప్పాడే ఈనెల 24న జరిగే పోగ్రాం లొ టీచర్స్,అంగన్వాడీ వర్క్,ఆరోగ్యం సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు,ఆశలు పాల్గొంటారని వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి ఎస్ .శివప్ప అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వై.శంకర రావు, ఎంఈఓ మాల్యాద్రి, డిప్యూటీ ఎంపీడీవో నారాయణరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, సిహెచ్ఓ పి. శివరామయ్య, సూపర్వైజర్లు కే.పద్మావతి,వై.కేతుర, తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ పోస్టులను భర్తీచేయరా రా!

వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది కొరత వలన సకాలంలో ప్రజలకు సేవలు అందనందున తీవ్ర ఇక్కట్లకు గురి అవుతున్నారు. ఎంపీడీవో వై.శంకర రావు, ఏవో నరేంద్ర దేవ్, డిప్యూటీ ఎంపీడీవో నారాయణరావు, గ్రామ సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు విధులను నిర్వహిస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయలేదు. టైపిస్టు తన విధులతోపాటు జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ విధులను నిర్వహిస్తున్నారు. అటెండర్లు నాలుగు పోస్టులకు ఒకరు మాత్రమే ఉండగా, మిగిలిన మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 21 గ్రామ పంచాయతీలకు 8 మంది గ్రామ కార్యదర్శులకు గాను కార్యదర్శి ఒకరు సెలవుపై వెళ్ళారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నారు.

# సాగరతీరాన రిసార్ట్స్

**కృష్ణాజిల్లాలో బీచ్ టూరిజం అభివృద్ధికి చర్యలు**
**రాష్ట్ర ప్రభుత్వంతో మైరా, రాడిసన్ ఎంవోయూ**
**రూ.158 కోట్లతో రిసార్ట్స్ ఏర్పాటుకు మైరా రెడీ**
**రూ.30 కోట్లతో గోల్డ్ శాండ్ బీచ్ రిసార్ట్స్‌కు రాడిసన్ ఆసక్తి**
**ఇప్పటికే బాపట్లలో పనులు మొదలు.. త్వరలో కృష్ణాలో..**

క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 16విజయవాడ) : కృష్ణాజిల్లాలో సాగరతీరానికి సమీపంలో రెండు భారీ రిసార్ట్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ కుదిరింది. రూ.158 కోట్లతో బే వ్యూ రిసార్ట్స్‌ను ఏర్పాటు చేయటానికి 'మైరా' గ్రూప్ ముందుకొచ్చింది. మొత్తం 150 గదులతో, 1,650 సీటింగ్ సామర్థ్యం కలిగిన కన్వెన్షన్‌తో కూడిన బే వ్యూ రిసార్ట్స్‌ను ఏర్పాటు చేయటానికి ఈ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. ప్రభుత్వం కూడా అనుమతులు ఇవ్వటంతో శంకుస్థాపనకు మార్గం ఏర్పడింది. ఈనెల చివరి వారంలో పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే, సాగరతీరం వెంబడి గోల్డ్ శాండ్ బీచెస్ రిసార్ట్స్ ఏర్పాటు చేయటానికి ప్రముఖ రాడిసన్ గ్రూపు ముందుకొచ్చింది. బాపట్ల బీచ్‌తో పాటు కృష్ణాజిల్లాలోనూ రూ.30 కోట్లతో బీచ్ రిసార్ట్స్‌ను అభివృద్ధి చేయనుంది. మొత్తం 147 గదులు, 1,800 సీటింగ్ సామర్థ్యం కలిగిన కన్వెన్షన్ సెంటర్‌తో కూడిన బీచ్ రిసార్ట్స్‌ను అభివృద్ధి పరచనుంది.

అద్భుత సాగరతీరాలెన్నో..

కృష్ణాజిల్లాలో సువిశాల సాగరతీరంలో సుందరమైన బీచ్‌లు ఎన్నో ఉన్నాయి. మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్‌తో పాటు కృత్తివెన్ను మండలంలోని చిన్నగొల్లపాలెం, పెద్దగొల్లపాలెం, బందరు మండలంలో పెదపట్నం బీచ్‌లు ఉన్నాయి. ఈ మూడు బీచ్‌లు కూడా ఎన్‌హెచ్-216 వెంబడి ఉన్నాయి. ఈ బీచ్‌లకు వెళ్లడానికి తగిన రోడ్డు మార్గాలు లేవు. ఎన్‌హెచ్-216 నుంచి ఈ బీచ్‌లకు ఆర్వోబీల ద్వారా మార్గాలను ఏర్పాటు చేసుకుంటే గోవాను తలదన్నే ప్రకృతి సౌందర్యాన్ని చూడొచ్చు. నాగాయలంకలో నవలంక అనే ఇసుక దీవి ఉంది. ఇక్కడకు కూడా పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. వీటికి మార్గాలను ఏర్పాటు చేయగలిగితే అనేక సంస్థలు బే హోటల్స్ ఏర్పాటుకు



ముందుకొచ్చే అవకాశం ఉంది.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో మూడు ఎంవోయూలు

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో మూడు ఎంవోయూలు జరిగాయి. రూ.174.82 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు మూడు సంస్థలు సిద్ధంగా ఉన్నాయి. వీసీ న్యూట్రిఫుడ్స్ ప్రైవేట్ లిమిట్ సంస్థ రూ.100 కోట్లతో పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చి ఎంవోయూ చేసుకుంది. మల్లవల్లిలో 30 ఎకరాలు కేటాయించాలని కోరింది. ఈ సంస్థ నుంచి ప్రభుత్వానికి ఇంకా డీపీఆర్ రావాల్సి ఉంది. ఈ సంస్థ మొత్తం 4 వేల మందికి ఉద్యోగాలను కల్పిస్తానని ఎంవోయూలో పేర్కొంది. రూ.49.82 కోట్లతో విశ్వశ్రీ ప్రొటీన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుంది. ఈ కంపెనీ నుంచి ప్రభుత్వానికి డీపీఆర్ వచ్చింది. అనుమతుల దశలో ఉంది. మొత్తం 250 ఉద్యోగాలను కల్పిస్తామని ఈ సంస్థ ఎంవోయూలో పేర్కొంది. రూ.25 కోట్లతో వేపూరి ఆగ్రో ప్రోడక్ట్స్ లిమిటెడ్ సంస్థ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చింది. 100 మందికి ఉద్యోగాలను కల్పిస్తామని ఎంవోయూ చేసుకుంది. డీపీఆర్‌ను సమర్పించగా, ల్యాండ్‌సేల్ అగ్రిమెంట్ కూడా పూర్తయింది. అనుమతుల దశలో ఉంది.


# 186 కిలోల గంజాయి స్వాధీనం

**వేర్వేరు చోట్ల పట్టుకున్న కొయ్యూరు, మంప పోలీసులు**
**నలుగురి అరెస్టు**



క్రైం కౌంటర్ న్యూస్ : కొయ్యూరు, ఫిబ్రవరి 16 ఒడిశా నుంచి బూదరాళ్ల మీదుగా రాజమహేంద్రవరం, అనపర్తి, తమిళనాడుకు రవాణా చేస్తున్న 186 కిలోల గంజాయిని సోమవారం కొయ్యూరు, మంప పోలీసులు వేర్వేరు ప్రాంతాల్లో స్వాధీనం చేసుకుని, నలుగురిని అరెస్టు చేశారు. దీనికి సంబంధించి కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో కొయ్యూరు ఎస్ఐ కిశోర్‌వర్మకు అందిన ముందస్తు సమాచారం మేరకు చీడిపాలెం కూడలిలో తన సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించారు. బూదరాళ్ల మీదుగా మినీ వ్యాన్‌లో వస్తూ పోలీసు తనిఖీలను గుర్తించి తిరిగి వెనక్కి వెళ్లిపోయే ప్రయత్నం చేసింది. పోలీసులు చాకచక్యంగా ఆ వ్యాన్‌ను పట్టుకున్నారు. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వ్యాన్‌ను తనిఖీ చేశారు. వ్యాన్ బాడీ కింద రహస్య అర ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. అందులో 83 ప్యాకెట్లలో 183 కిలోల గంజాయి ఉన్నట్టు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న ఒడిశాకు చెందిన డ్రైవర్ వంతల ప్రసాద్‌తో పాటు తమిళనాడుకు చెందిన శంకర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్టు సీఐ తెలిపారు. అలాగే మంప ఎస్ఐ శ్రీనివాసరావుకు వచ్చిన సమాచారం మేరకు సోమవారం ఉదయం బూదరాళ్ల గ్రామ సరిహద్దుల్లో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపగా వారు వాహనాన్ని వదిలి పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయగా సుమారు మూడు కిలోల గంజాయి లభించింది. పట్టుబడిన అనపర్తి గ్రామానికి చెందిన జగరపు సాయికుమార్, పులిగ విజయ్‌కుమార్‌లను విచారించగా ధారకొండ అవతల ఒడిశాకు చెందిన గ్రామంలో కొనుగోలు చేశామని వారు తెలపడంతో ఇద్దర్నీ అరెస్టు చేసినట్టు సీఐ చెప్పారు.

# తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా విడుదల



క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 16తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్. మే నెల దర్శనం, గదుల కోటా విడుదల వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఫిబ్రవరి 18వ తేదీన తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. మే నెలకు సంబంధించిన సుప్రభాతం, అర్చన, తోమాల, అష్టదళ పాదపద్మారాధన సేవల కోటా టికెట్లను ఫిబ్రవరి 18వ తేదీ ఉదయం 10 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. ఫిబ్రవరి 20వ తేదీ ఉదయం పది గంటల వరకూ ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన భక్తులు ఫిబ్రవరి 20 నుంచి ఫిబ్రవరి 22వ తేదీ మధ్యాహ్నం 12లోపు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది.ఫిబ్రవరి 21వ తేదీ ఉదయం పదింటికి ఊంజల్ సేవ, కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను టీటీడీ ఆన్ లైన్‌లో విడుదల చేయనుంది. ఇక మే నెలకు సంబంధించిన వర్చువల్ సేవలు, దర్శన స్లాట్ల కోటాను 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. ఫిబ్రవరి 23వ తేదీ ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల చేస్తారు. ఫిబ్రవరి 23వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమలలో వృద్ధులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక దర్శనం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. మే నెలకు సంబంధించిన టికెట్ల కోటాను ఫిబ్రవరి 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. తిరుమల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను ఫిబ్రవరి 24న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.మరోవైపు శ్రీవారి భక్తుల కోసం తిరుమల, తిరుపతిలలో టీటీడీ గదులు కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. మే నెలకు సంబంధించిన గదుల కోటాను ఫిబ్రవరి 24వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు విడుదల చేస్తారు.

# ముమ్మరంగా పసుపు సేకరణ

**ఏజెన్సీ వ్యాప్తంగా 25 వేల ఎకరాల్లో సాగు**

**మార్కెటింగ్ సౌకర్యం ఊసే లేదు**

**వారపు సంతలే గిరి రైతులకు ప్రధాన ఆధారం**

**ఈ నెలాఖరు నుంచి ఏప్రిల్ నెలాఖరు వరకు క్రయవిక్రయాలు**



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 16** పాడేరు– మన్యంలో ప్రస్తుతం ఎక్కడ చూసినా గిరిజన రైతులు తమ భూముల్లోని పసుపును తవ్వి తీస్తున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. వరి, రాగుల కోతలు, కాఫీ పండ్ల సేకరణ పూర్తయిన తర్వాత గిరిజన రైతులు పసుపు సేకరణపై దృష్టి సారిస్తారు.

ఏజెన్సీ వ్యాప్తంగా సుమారుగా 25 వేల ఎకరాల్లో గిరిజనులు పసుపును సాగు చేస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబరు నెలాఖరు నుంచి తమ భూముల్లోని పసుపు తవ్వి తీసి ఇళ్లలో కుప్పలుగా పోసి నిల్వ చేస్తారు. భూమిలోంచి పసుపు సేకరణ పూర్తయిన తర్వాత వాటిని పెద్ద పాత్రలు, ఇనుప డ్రమ్ముల్లో పూర్తిగా ఉడకబెడతారు. అలాగే బాగా ఉడికించిన పసుపును ఎటువంటి తేమ లేకుండా పూర్తిగా ఎండేలా ఎండలో ఆరబెడతారు. పూర్తిగా ఎండిన పసుపును వారపు సంతల్లో వర్తకులకు విక్రయిస్తుంటారు. జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి వారంలో క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. కానీ ఈ ఏడాది సీజన్ కాస్త ఆలస్యం కావడంతో ఫిబ్రవరి నెలాఖరు నుంచి ఏజెన్సీ వారపు సంతల్లో పసుపు క్రయవిక్రయాలు మొదలవుతాయి.

పచ్చి పసుపునకు పెరిగిన డిమాండ్

గతానికి భిన్నంగా ఈ ఏడాది పచ్చి పసుపునకు డిమాండ్ ఏర్పడింది. దీంతో పలువురు వర్తకులు, రైతులు ఉత్పత్తిదారు సంఘాలు సైతం గిరిజన రైతుల వద్ద కిలో రూ.40 చొప్పున పచ్చి పసుపును కొనుగోలు చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో విత్తనాలుగా, కాస్మోటిక్ పదార్థాల్లో వినియోగానికి పచ్చి పసుపును కొనుగోలు చేస్తున్నట్టు వర్తకులు తెలిపారు. అయితే ఇన్నాళ్లు ఎండు పసుపును మాత్రమే విక్రయించే రైతులకు పచ్చి పసుపు అమ్మకాలు కొత్తగా ఉన్నాయి. అయితే తమకున్న అవసరాన్ని బట్టి పలువురు రైతులు పచ్చి పసుపును విక్రస్తున్నారు. ఎక్కువ మంది ఉడికించి ఎండబెట్టి అమ్మడానికే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు.

మార్కెటింగ్ సౌకర్యం ఊసే లేదు

ఏజెన్సీలో అధిక సంఖ్యలో గిరిజనులు పండించే పసుపునకు మన్యంలో కనీస మార్కెటింగ్ సదుపాయం లేకపోవడంతో రైతులు ఆశించిన ధర దక్కడం లేదనే వాదన బలంగా వినిపిస్తోంది. వాస్తవానికి గిరిజన సహకార సంస్థ లేదా ట్రైఫెడ్ వంటి సంస్థలు గిరిజనుల నుంచి పసుపును కొనుగోలు చేసి దేశీయ మార్కెట్‌లో విక్రయించేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. అయితే గిరిజన ప్రాంతంలో పసుపునకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని ప్రకటించే జీసీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ దిశగా కనీస చర్యలు చేపట్టడం లేదని గిరి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు పసుపునకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తే తమకు మద్దతు ధర ఉంటుందని, ఫలితంగా ఏ పరిస్థితుల్లోనూ నష్టపోకుండా ఉంటామని పసుపు రైతులు చెబుతున్నారు.

# ప్లాస్టిక్ రహితంగా గ్రామాలు



**క్రైం కౌంటర్ న్యూస్ :** బొబ్బిలి రూరల్, ఫిబ్రవరి 16 బొబ్బిలి మం డల పరిషత్ కార్యాలయంలో డివిజన్ స్థాయిలో ఎంపీడీవోల తో డీడీవో ఎం.కిరణ్‌కుమార్ సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకుగాను ప్రభుత్వం పలు జిల్లాల్లో స్వచ్ఛ రథాలను ప్రాంభించనుందని తెలిపారు. ఈ వాహనాల ద్వారా ప్లాస్టిక్ వస్తువులు సహా ఐరన్, అట్టపెట్టెలు ఇతర పనికిరాని వస్తువులను తీసుకుని.. దానికి బదులుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. అలాగే ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. డివిజన్ పరిధిలోని 7 మండలాల్లో ఇంటి పన్నుల వసూళ్లు మందకొడిగా ఉన్నాయని, మరో 2 రోజుల్లోగా ఎంపీడీవో, కార్యదర్శులు, వసూళ్లను శతశాతం సాధించేలా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వ్యవహరించిన 32మంది అధికార సిబ్బందికి ఇప్పటికే షోకాజ్ నోటీసులు ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో బొబ్బిలి ఎంపీడీవో పి.రవికుమార్, బాడంగి, తెర్లాం, రామభద్రపురం ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# పనిభారం తగ్గించండి..

**ఒత్తిడి తాళలేక కొందరు ఆత్మహత్యలు..**

**ఇలా అయితే సర్వే చేయలేం..**

**వీఆర్వోల ఆవేదన.. నిరసనలు**



**క్రైం కౌంటర్ న్యూస్ :** ఏలూరు రూరల్, ఫిబ్రవరి 16 విధి నిర్వహణ లో పెరుగుతున్న పని భారం తగ్గించాలని కోరుతూ సోమవారం భోజన విరామ సమయంలో జిల్లావ్యాప్తంగా గ్రామ వీఆర్వోలు తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలిపారు. ప్రభుత్వం, అధికారులు చెప్పిన పనులు సకాలంలో పూర్తి చేయలేక కొందరు మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వీఆర్వోలు ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వానికి, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకం కాదని, కానీ తమపై విపరీతంగా పని భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వే ప్రక్రి యను వంద రోజుల్లో పూర్తి చేయాలని టార్గెట్ విధించడం తగ దంటూ అధికారులు తీరుపై మండిపడుతున్నారు. సర్వేను హడావుడిగా చేయడం వల్ల తప్పులు వచ్చే ప్రమాదం ఉందని ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో

వీఆర్ఏల కొరత తీవ్రంగా ఉందని, వీఆర్వోల నియామకాలు జరపకపోవడం వల్ల పని భారం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 700 మందికి పైగా వీఆర్వోలు విధులు నిర్వహిస్తున్నారు. గృహ నిర్మాణ శాఖలో పనులు, ఎంపీడీవో కార్యాలయాల్లో సమావేశాలు ఇలా ప్రతి పనికీ వీఆర్వోలనే ఉపయోగిస్తున్నారని దీంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని వాపోతున్నారు. పని ఒత్తిడి తట్టుకోలేక కొందరు ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మనుషులమేనని, ఎన్ని పనులు చేయగలమని ప్రశ్నిస్తున్నారు. ఒత్తిడి కారణంగా ఇబ్బందులకు గురవుతున్నామని, వీఆర్వోల సాధకబాధకాలను సీఎం దృష్టికి తీసుకెళ్ళదామని తాము అనుకుంటే కొంతమంది ముఖ్యమంత్రికి వీఆర్వోలపై తప్పుడు నివేదికలు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

సమయంలోపు బయోమెట్రిక్ వేయకపోతే సెలవుగా నిర్ధారణ

వీఆర్వోలు ప్రభుత్వ ఆదేశాలు పాటించడం లేదని, సచివాలయాల్లో బయోమెట్రిక్ వేయడం లేదని తమపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆందోళన చెందుతున్నారు. తాము బయోమెట్రిక్ వేయపోతే సెలవుగా నిర్ధారిస్తున్నారని వాపోతున్నారు. ఉదయం 10 గంటలకు ఒకసారి, మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల లోపు రెండో సారి, సాయంత్రం 5 గంటల తర్వాత మరొకసారి బయోమెట్రిక్ వేయపోతే సెలవుగా నిర్ధారిస్తున్నారని వాపోతున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి వరకు వీఆర్వోలు ఖాళీ లేకుండా విధులు నిర్వహిస్తున్న తమపై అధికారులు వేధింపులకు దిగుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘించాలన్న ఉద్దేశం తమకు లేదని తేల్చిచెబుతున్నారు. రీసర్వే కోసం వీఆర్వోలు పెడుతున్న ఖర్చులను వెంటనే చెల్లించాలని సర్వే వంద రోజుల్లోనే పూర్తి చేయాలన్న నిబంధన సడలించాలని వీఆర్వోలు కోరుతున్నారు.

వేధింపులకు గురి చేయడం తగదు గ్రామ రెవెన్యూ అధికారులను, అధికారులు వేధింపులకు గురి చేయడం తగదు. కిందిస్థాయిలో సమస్యలు తెలుసు కోకుండా హడావిడిగా పూర్తి చేయాలని వీఆర్వోలను ఒత్తిడి చేయడం సరికాదు. గత ప్రభుత్వంలో రీసర్వేలో జరిగిన వాస్తవాలను ప్రభుత్వానికి దూరం చేయాలని కొంత మంది అధికారులు కుట్రలు చేస్తున్నారు. సమస్యలు తెలుసుకోకుండా వీఆర్వోలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రైతులు చాలా మంది అందుబాటులో ఉండడం లేదు. ఆ సమస్యలు ఎవరూ పట్టించుకోకుండా వీఆర్వోలపై ఒత్తిడి చేయడం, సర్వే చేయకపోతే షోకాజ్ నోటీసులు ఇవ్వడం దారుణం.

# వైభవంగా శివపార్వతుల కల్యాణం



**క్రైం కౌంటర్ న్యూస్ :** కర్నూలు కల్చరల్, ఫిబ్రవరి 16 నగరంలో మహా శివరాత్రి ఉత్సవాలు సోమవారం రాత్రి ముగిశాయి. వివిధ దేవాల యాల్లో తెల్లవారుజామున శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వ హించారు. సాయంత్రం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన రథోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి, ఉత్సవమూర్తులకు పూజలు చేశారు.

హరిహర క్షేత్రంలో.. నగరంలోని హరిహర క్షేత్రంలో ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ పూజలు, స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఇందులో భాగంగా భవానీ సమేత రామలింగేశ్వర స్వామి వారికి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. వేదపండి తులు, ఆలయ అర్చకులు మామిళ్లపల్లి రాజేశ శర్మ, మహేశ శర్మ, ప్రస న్నకుమార్ శర్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మెడికోవర్ హాస్పిటల్ హెడ్ మహేశ్వరరెడ్డి, న్యూరో సర్జన డాక్టర్ విశ్వకుమార్, కార్డిక్ సర్జన డాక్టర్ చంద్రశేఖర్‌లు హాజరై పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సండేల్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. ఆసుపత్రి తరపున హరి హర క్షేత్రానికి మంచినీటి కూలర్‌ను సమకూరుస్తామని మహేశ్వరరెడ్డి వారికి హామీ ఇచ్చారు. సోమవారం ఉదయం 9 గంట లకు క్షేత్రంలోని మూలమూర్తికి అన్నాభిషేకం నిర్వహించి, మధ్యాహ్నం భక్తులకు అన్నప్ర సాదం వితరణ చేశారు. రాత్రి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక రథంపై అధిష్ఠించి స్థానిక వీధుల్లో ఊరే గించారు. కార్యక్ర మంలో సంఘం అధ్యక్ష గౌరవాధ్యక్షులు సండేల్ చంద్రశేఖర్, సీవీ దుర్గాప్రసాద్, శ్యామసుందర శర్మ, టీవీ రవిచంద్ర శర్మ, ఎస్. శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని వివిధ ఆలయాల్లో... పాతనగరంలో జమ్మిచెట్టు సమీపంలోని లలితాపీఠంలో లలితా సుందరేశ్వర స్వామికి కల్యాణం ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్యం స్వామి నేతృత్వంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. పాతనగరంలోని నిమిషాంబాదేవి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ వర్మ ఆ?ధ్వర్యంలో ఆదివారం రాత్రి నిమిషాంబాదేవి విశ్వేశ్వర స్వామి వార్ల కల్యాణం నిర్వహించారు. సోమవారం సాయంత్రం స్వామి అమ్మవార్ల దివ్యమంగళ మహారథోత్సవాన్ని స్థానిక వీధుల్లో ఉరేగించారు. అశోక్ నగర్‌లోని ద్వారకామాయి, ఆంజనేయస్వామి ఆలయంలోని శివాల యం, కప్పల్‌నగర్‌లోని మల్లికార్జున స్వామి ఆలయం, సప్తగిరినగర్‌లోని కైలాసగిరి తదితర శైవ దేవాలయాల్లో శివరాత్రి పూజలు, స్వామి అమ్మ వార్ల కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించారు.

సి.బెళగల్: మండల కేంద్రమైన సి.బెళగల్‌లో కొండపైన వెలసిన గట్టు మల్లికార్జునస్వామి, భ్రమరాంబదేవికి అర్చకులు కల్యాణం నిర్వహించారు. మహేంద్ర, జగదీష్ దంపతులు స్వామి, అమ్మవార్లలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ చిన్న మునెప్ప, అలయ నిర్వాహకులు జంగం నాగమల్లయ్య, వీరశేఖర్, కాంట్రాక్టర్ అడివప్ప, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వరుడి రథోత్సవం

గూడూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గూడూ రులో వెలసిన భువనేశ్వరి నీలకంఠేశ్వరుడి ర?థోత్సవం అశేష భక్తజనుల మధ్య వైభవంగా జరిగింది. సోమవారం పట్టణంలోని నీలకంఠేశ్వరుని ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ఆలయ అర్చకుడు నాగరాజు స్వామి అభిషేకం, మహా మంగళహారతీ తదితర పూజలు నిర్వహించారు. భక్తులు, మహిళలు ఆలయానికి తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. సాయంత్రం నీలకంఠేశ్వరుని ర?థోత్సవం అశేష భక్తజనుల మధ్య జరిగింది. రథోత్సవంలో చిన్నారుల కోలాటాలు, సాం స్కృతిక కార్యక్రమాలు అహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో అర్చకుడు నాగరాజు స్వామి, స్వామివారి భక్త బృందం పాల్గొన్నారు.

చనుగొండ్లలో: గూడూరు మండలం చనుగొండ్ల గ్రామంలో కేశవ, నాగలింగేశ్వర, బసవేశ్వర స్వాముల వారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం చనుగొండ్ల గ్రామంలోని కేశవ, నాగలిం గేశ్వర, బసవేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

# రేపు శ్రీముఖలింగేశ్వరుడి చక్రతీర్థ స్నానం

**క్రైం కౌంటర్ న్యూస్ :** జలుమూరు, ఫిబ్రవరి 16 మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీముఖలింగం వద్ద వంశధారనదిలో బుధవారం శ్రీముఖలింగేశ్వర స్వామి చక్రతీర్థ స్నానం నిర్వహించనున్నారు. బుధవారం ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేస్తారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలు ధరించి.. పూలమాలలతో అలంకరించి.. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ నంది వాహనంపై ఊరేగిస్తారు. వంశధార నది మిరియాపల్లి రేవు వద్దకు తీసుకెళ్తారు. అక్కడ చక్రతీర్థ స్నానం చేయిస్తారు. ఈ ఉత్సవంలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటారు. ఈమేరకు దేవదాయశాఖ అధికారులు, అర్చకులు ఏర్పాట్లు చేస్తున్నారు. నంది వాహనాన్ని సిద్ధం చేశారు. చక్రతీర్థ స్నానాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష అధికారులను ఆదేశించారు. వంశధార నదిలో ఏర్పాట్లను సోమవారం ఆమె పరిశీలించారు. భక్తుల రద్దీకి తగ్గట్లు నదిలో నీటి ప్రవాహాన్ని పెంచాలని వంశధార డీఈకి సమాచారం ఇవ్వాలని తహసీల్దార్ జె.రామారావుకు సూచించారు. నదిలోకి వచ్చే మార్గంలో నాలుగులైన్ల



బారికేడ్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అలాగే నరసన్నపేట సీఐ శ్రీనివాసరావు కూడా ఏర్పాట్లు పరిశీలించి.. ఎస్ఐ అశోక్‌బాబుకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్.ఐ జగదీష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు తర్ర బలరాం, సర్పంచ్ టి.సతీష్‌కుమార్, ఆలయ పాలకమండలి చైర్మన్ శివప్రసాద్ పాడి పాల్గొన్నారు.

# సినిమా



## చిరు, బాలయ్య, వెంకీలతో బ్లాక్ బస్టర్ అందుకుంది..

ఒకప్పుడు ఇండస్ట్రీలో తిరుగులేని హీరోయిన్ ఆమె.. ఎంతో మంది స్టార్ హీరోల సరసన సినిమాలు చేసి మెప్పించింది. తెలుగు, తమిళ్ , కన్నడ భాషల్లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ముఖ్యంగా తెలుగులో ఎన్నో సూపర్ హిట్ అందుకుంది. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జునలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంది ఆ అందాల తర్వాత. పై ఫొటోలో ఉన్న చిన్నారుల్లో ఆమె ఎక్కడ ఉందొ.? ఆమె ఎవరో కనిపెట్టండి చూద్దాం.! చాలా మంది హీరోయిన్స్ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ ఉంటాయి. స్టార్ హీరోయిన్స్ చిన్ననాటి ఫోటోలు సోషల్ మీడియాలో నిత్యం వైరల్ అవుతూ ఉంటాయి. ఫ్యాన్స్ తమ అభిమాన హీరోయిన్స్ ఫోటోలను నెట్టింట తెగ షేర్ చేస్తూ ఉంటారు.హీరోయిన్స్ చిన్ననాటి ఫోటోలు, లేటెస్ట్ ఫోటో షూట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ హీరోయిన్ కు సంబంధించిన స్కూల్ డేస్ ఫోటో చక్కర్లు కొడుతుంది. పై ఫొటోలో ఉన్న స్టార్ హీరోయిన్ ను గుర్తుపట్టారా.? ఒకప్పుడు ఆమె కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్. ఇప్పటికీ తరగని అందంతో దూసుకుపోతోంది ఈ ముద్దుగుమ్మ. ఇంతకూ ఆమెను కనిపెట్టారా.? ఆమె మరెవరో కాదు.. అప్పటికీ ఇప్పటికీ కుర్రాళ్లను తన అందంతో కట్టేస్తున్న వయ్యారి భామ మీన. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది.మీనా చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. సినిమా ఇండస్ట్రీలో మీనా 40 ఏళ్లకు పైగా ఉన్నారు. తెలుగులో ఆమె ఎంతో మంది సూపర్ స్టార్స్ తో నటించింది. వెంకటేష్, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున ఇలా చాలా మంది స్టార్స్ తో నటించింది. ఇటీవలే మీనా భర్త కన్నుమూశారు. ఇక మీనా ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్నారు. కానీ బుల్లితెరపై పలు రియాల్టీ షోలకు జడ్జీగా వ్యవహరిస్తుంది మీనా. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది రెగ్యులర్ గా తన ఫోటోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మీనా అప్పటికీ ఇప్పటికీ అదే అందంతో.. అలానే ఉన్నారు.





## బరువు తగ్గేందుకు, ఫిట్‌గా ఉండేందకు ఒక రోజులో ఎన్ని చపాతీలు తినాలి!

సాధారణ గోధుమలతో తయారు చేసిన చపాతీలో 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 70-80 కేలరీలు, 3 గ్రాముల ప్రొటీన్, కొద్ది మొత్తంలో ఫైబర్ ఉంటాయి. ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది, ప్రొటీన్ జీవక్రియకు మద్దతు ఇస్తుంది. ఇంకా చపాతీని ఇతర పిండితో కలిపి తయారు చేస్తే, అది మరింత ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి మనం ఆరోగ్యం ఉండటానికి, బరువు నియంత్రణలో ఉండటానికి రోజుకూ ఎన్ని చపాతీలు తినాలి, ఏ సమయంతో తినాలో ఆరోగ్య నిపుణుల ప్రకారం తెలుసుకుందాం.

ఒక రోజులో ఎన్ని చపాతీలు తినాలి?

మీరు ఒక రోజులో ఎన్ని చపాతీలు తినాలి అనేది మీ వయస్సు, బరువు, ఎత్తు, రోజువారీ శారీరక శ్రమ, ఫిట్‌నెస్ లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి ఒక భోజనంలో 2 నుండి 4 మధ్య తరహా గోధుమ చపాతీలను తినవచ్చు. దీని అర్థం రోజుకు 6 నుండి 12 చపాతీలు, కానీ ఇది పూర్తిగా వ్యక్తిగత అవసరాలు, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి 55-65 కిలోల బరువు ఉండి కూర్చొని పనిచేస్తే లేదా తేలికైన పని చేస్తే, రోజుకు 3-4 చపాతీలు సరిపోతాయి. అదే సమయంలో, 65-75 కిలోల బరువు ఉండి మధ్యస్తంగా చురుకుగా ఉండేవారు 4-5 చపాతీలు తినవచ్చు. ఎవరైనా 75 కిలోల కంటే ఎక్కువ బరువు ఉంటే లేదా కఠినమైన పని లేదా వ్యాయామం చేస్తే, వారు రోజుకు 5-6 చపాతీలు తినవచ్చు, ఎందుకంటే వారి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది.

బరువు తగ్గడానికి రోజుకు ఎన్ని చపాతీలు తినాలి?

సాధారణంగా, ఒక చిన్న చపాతీలో దాదాపు 80-85 కేలరీలు ఉంటాయి. ఇందులో దాదాపు 15-18 గ్రాముల కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. మీరు మధ్యాహ్న భోజనానికి దాదాపు 300-400 కేలరీలు తినాలనుకుంటే, మీరు రెండు చపాతీలు తినవచ్చు. రెండు చపాతీలు సుమారు 160 కేలరీలు, 24-30 గ్రాముల కార్బోహైడ్రేట్లను అందిస్తాయి. అదనంగా, మీరు చపాతీలతో తినే కూరగాయలు లేదా పండ్లు కూడా కొన్ని కేలరీలను కలిగి ఉంటాయి. అందువల్ల, బరువు తగ్గడానికి మీరు రోజుకు తినవలసిన చపాతీల సంఖ్య మీ మొత్తం కేలరీల అవసరాలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, బరువు తగ్గడానికి రోజుకు 3-4 చపాతీలు సరిపోతాయని భావిస్తారు.

అయితే కేవలం చపాతీల సంఖ్యను లెక్కించడం మాత్రమే సరిపోదు. మీ ప్లేట్‌లో ఎలాంటి ఆహారం ఉందనేది పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. చపాతీలను పప్పుధాన్యాలు, పెరుగు, జున్ను లేదా కూరగాయలతో కలిపి తిన్నప్పుడు, అవి శరీరానికి ప్రొటీన్, ఫైబర్, అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఇది జీర్ణక్రియను నెమ్మదింపజేయడానికి, కడుపు ఎక్కువసేపు నిండుగా ఉంచడానికి, తరచుగా ఆకలి బాధలను తగ్గించడానికి సహాయపడుతుంది. తద్వారా మీరు త్వరగా బరువు తగ్గేందుకు సహాయపడుతుంది.



## శీతాకాలంలో ఈ తప్పులు మీరూ చేస్తున్నారా?

శీతాకాలంలో ఆహారం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపడం చాలా ముఖ్యం. ఈ కాలంలో సాధారణంగా చాలా మంది వేసవిలో కంటే ఎక్కువ ఆహారం తీసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా వేయించిన ఆహారాలు, స్వీట్ల వినియోగం తెలియకుండానే పెరుగుతుంది. కానీ ఈ రకమైన ఆహారాలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ త్వరగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు కొలెస్ట్రాల్ పెరగడానికి గల కారణాలు ఏమిటి? ఈ సమయంలో ప్రజలు ఎందుకు ఎక్కువ ఆహారం తీసుకుంటారు? శీతాకాలంలో ఏ రకమైన ఆహారాలు తినకూడదు వంటి వివరాలు ఈ కింద తెలుసుకుందాం..శీతాకాలంలో కొలెస్ట్రాల్ పెంచే ఆహారాలు ఇవే..

నెయ్యి ఎక్కువగా ఉండే ఆహారాలు

ఏదైనా కూరలో నెయ్యి వేసి వేడి చేసి తినడం చాలా హానికరం. ఎందుకంటే ఇందులో చాలా సంతృప్త కొవ్వు ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ముఖ్యంగా శీతాకాలంలో నెయ్యిని పరిమిత పరిమాణంలో తీసుకోవాలి. నెయ్యి కాకుండా సమోసాలు, కచోరి, పకోడీలు వంటి వేయించిన ఆహారాలను వీలైనంత వరకు నివారించాలి. శుద్ధి చేసిన నూనెను ఎక్కువగా వాడటం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది.

రెడ్ మీట్

శీతాకాలంలో రెడ్ మీట్‌ను పెద్ద మొత్తంలో తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. ఇందులో అధిక మొత్తంలో కొవ్వు, కొలెస్ట్రాల్ ఉంటాయి. కాబట్టి దీనిని మితంగా తీసుకోవాలి. మీకు గుండె సంబంధిత సమస్యలు ఉంటే, దీనిని తినకపోవడమే మంచిది. అలాగే శీతాకాలంలో ఎక్కువ చక్కెర తీసుకోవడం మానుకోవాలి.

శీతాకాలంలో గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయాలు

ప్రతిరోజూ 30 నిమిషాలు వాకింగ్, తేలికపాటి వ్యాయామం చేయాలి.

మీ ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలు, పండ్లను చేర్చుకోవాలి.

కనీసం నెలకు ఒకసారి కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేసుకోవాలి.

## ఆఫ్రిదికి అధికారం ఉంటేనట..

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా కొలంబో వేదికగా జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో భారత్ చేతిలో పాకిస్థాన్ 61 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైంది. ఈ ఓటమి కేవలం ఒక మ్యాచ్ ఫలితం మాత్రమే కాదు, పాక్ క్రికెట్ పునాదులను కదిలించేలా ఉంది. టీమిండియా నిర్దేశించిన 176 పరుగుల లక్ష్య ఛేదనలో పాక్ బ్యాటర్లు చేతులెత్తేయడంపై ఆ దేశ మాజీ క్రికెటర్లు నిప్పులు చెరుగుతున్నారు. బాబర్ అజామ్, షాహీన్ అఫ్రిది వంటి దిగ్గజాలపై తీవ్ర విమర్శలు రావడమే కాకుండా, వారిని జట్టు నుంచి శాశ్వతంగా తప్పించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది ఈ ఓటమిపై స్పందిస్తూ చాలా కఠినమైన వ్యాఖ్యలు చేశారు. “జట్టు ఎంపికలో నా చేతిలో అధికారం ఉంటే బాబర్ అజామ్, షాదాబ్ ఖాన్, షాహీన్ అఫ్రిదిలను వెంటనే జట్టు నుంచి తప్పించేవాడిని. వారికి ఇప్పటికే చాలా అవకాశాలు ఇచ్చాం, కానీ కీలక సమయాల్లో వారు పదేపదే విఫలమవుతున్నారు. సీనియర్లు ఫలితాలను ఇవ్వనప్పుడు, బెంచ్‌పై ఉన్న యువకులను ఎందుకు ఆడించకూడదు?” అని ప్రశ్నించారు. బాబర్ అజామ్ జట్టుకు భారంలా మారాడనే అర్థం వచ్చేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి.

పాక్ క్రికెట్ దిగ్గజం జావెద్ మియాందాద్ మాట్లాడుతూ.. పెద్ద మ్యాచుల్లో ఆటగాళ్లకు ఉండాల్సిన క్యారెక్టర్ పాక్ క్రికెటర్లలో కనిపించలేదన్నారు. టీమ్ మేనేజ్మెంట్ తీసుకున్న ఆరుగురు స్పిన్నర్ల నిర్ణయం కూడా ఘోర తప్పిదమని ఎత్తిచూపారు. మరో మాజీ కెప్టెన్ మహ్మద్ యూసుఫ్ అయితే.. పాక్ క్రికెట్‌లో రాజకీయ జోక్యం, వ్యక్తిగత ఎజెండాల వల్లే ఈ దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. బలహీనమైన జట్లపై గెలిచి గొప్పలు చెప్పుకోవడం కాదు, భారత్ వంటి జట్లపై ఆడినప్పుడే అసలు సత్తా తెలుస్తుంది. షాహీన్, బాబర్‌ల సమయం ముగిసింది అని ఆయన వేదికగా ధ్వజమెత్తారు. రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ ఎప్పటిలాగే తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బాబర్ అజామ్‌ను విరాట్ కోహ్లీతో పోల్చడంపై మండిపడుతూ.. కోహ్లీ తన వారసత్వాన్ని తానే నిర్మించుకున్నాడు. కానీ బాబర్ మాత్రం ఒక్క మ్యాచ్ కూడా గెలిపించలేకపోతున్నాడు. మీరు ఒక సూపర్ స్టార్?ను తయారు చేశారు, కానీ అతడికి మ్యాచ్ గెలిపించే సత్తా లేదని దుయ్యబట్టారు. పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీని కూడా అసమర్థుడు అని అక్తర్ అభివర్ణించడం గమనార్హం.

పాక్ క్రికెటర్ అహ్మద్ షెహజాద్ కూడా బాబర్ అజామ్ ప్రదర్శనపై పెదవి విరిచారు. భారత్‌పై బాబర్ మరోసారి అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. బహుశా టీ20 ఫార్మాట్‌లో బాబర్‌కు ఇదే చివరి మ్యాచ్ కావచ్చేమో అని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. వరుస వైఫల్యాలతో సతమతమవుతున్న బాబర్‌ను జట్టులో కొనసాగించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.




## రషీద్ ఖాన్ సేన నయా రికార్డు

టీ20 ప్రపంచకప్ 2026లో అఫ్గానిస్థాన్ జట్టు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. సోమవారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన కీలక పోరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పై 5 వికెట్ల తేడాతో రషీద్ ఖాన్ సేన ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో అఫ్గాన్లు తమ సూపర్-8 ఆశలను సజీవంగా ఉంచుకున్నారు. ఒకవేళ ఈ మ్యాచ్‌లో ఓడిపోయి ఉంటే టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చేది. నిన్న భారత్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోవడంతో సంబరాలు చేసుకున్న అఫ్గాన్ అభిమానులకు, నేడు తమ జట్టు గెలుపు మరింత జోష్ ఇచ్చింది. టాస్ గెలిచిన అఫ్గానిస్థాన్ జట్టు మొదట యూఏఈని బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అఫ్గాన్ పేసర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో యూఏఈ బ్యాటర్లను వణికించాడు. కేవలం 15 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి యూఏఈ నడ్డి విరిచాడు. యూఏఈ ఆటగాళ్లలో శోయబ్ ఖాన్ (68), అలీషాన్ షరాఫు (40) మాత్రమే రాణించడంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేయగలిగింది. ముజీబ్ ఉర్ రెహ్మాన్ రెండు వికెట్లు తీయగా, కెప్టెన్ రషీద్ ఖాన్ ఒక వికెట్ సాధించాడు.161 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గాన్ జట్టుకు ఆదిలోనే షాక్ తగిలింది. స్టార్ ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ డకౌట్ అయి పెవిలియన్‌కు చేరాడు. అయితే మరో ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ (53) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్‌లో మెరిసిన ఒమర్జాయ్, బ్యాటింగ్‌లోనూ మెరుపులు మెరిపించాడు. కేవలం 21 బంతుల్లోనే 40 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. దీంతో మరో 4 బంతులు మిగిలి ఉండగానే అఫ్గానిస్థాన్ లక్ష్యాన్ని ఛేదించింది.

గ్రూప్-డి పాయింట్ల పట్టికలో ప్రస్తుతం సౌతాఫ్రికా వరుసగా మూడు విజయాలతో అగ్రస్థానంలో ఉండి ఇప్పటికే సూపర్-8కు అర్హత సాధించింది. రెండో స్థానంలో న్యూజిలాండ్ ఉండగా, తాజా విజయంతో అఫ్గానిస్థాన్ మూడో స్థానంలో నిలిచింది. అఫ్గాన్లు తమ తర్వాతి మ్యాచ్‌లో కెనడాపై కచ్చితంగా గెలవాల్సి ఉంటుంది. అదే సమయంలో న్యూజిలాండ్ తన చివరి మ్యాచ్‌లో కెనడా చేతిలో ఓడిపోతే, రన్ రేట్ ప్రాతిపదికన అఫ్గానిస్థాన్ సూపర్-8కు వెళ్లే అవకాశం ఉంటుంది. దీంతో ఈ గ్రూప్‌లో పోటీ ఇప్పుడు రసవత్తరంగా మారింది.గత కొన్నేళ్లుగా అఫ్గానిస్థాన్ జట్టు పసికూన స్థాయి నుంచి దిగ్గజ జట్లను ఓడించే స్థాయికి ఎదిగింది. స్పిన్ బౌలింగ్‌కు పేరుగాంచిన ఈ జట్టులో ఇప్పుడు పవర్‌ఫుల్ హిట్టర్లు, వేగవంతమైన పేసర్లు కూడా తోడయ్యారు. ముఖ్యంగా ఒమర్జాయ్ వంటి ఆల్‌రౌండర్లు జట్టుకు వెన్నెముకలా మారుతున్నారు. గ్రూప్ దశ దాటి సూపర్-8లో అడుగుపెడితే అఫ్గాన్ జట్టు ఏదైనా అద్భుతం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com